ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య



♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

శుక్రవారం 01
మార్చి 2024 , పేజీలు 8

## మత్తు పదార్థాల వినియోగం యువత భవితకు నిరోధకం
## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల ప్రతినిధి,29 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్ :**
మత్తు పదార్థాలు, మద్య పానీయాల వినియోగం యువత భవిష్యత్తుకు నిరోధకమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్లో గల కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా అటవీ శాఖ అధికారి శివ్ ఆశిష్ సింగ్, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి హరికృష్ణ, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా౹౹ జి.సి. సుబ్బారాయుడు, ఆబ్కారీ, మద్యపాన నిషేధ శాఖ పర్యవేక్షకులు నందగోపాల్, డ్రగ్స్ ఇన్స్పెక్టర్ చందనలతో కలిసి జిల్లా విద్య, వైద్య, అటవీ, వ్యవసాయ, సాంఘిక, ఆదాయ పన్ను, రెవెన్యూ శాఖల అధికారులు, జిల్లా డ్రగ్స్ ఇన్స్పెక్టర్లతో మత్తు పదార్థాల నియంత్రణపై తీసుకోవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత మద్యానికి, మత్తు పదార్థాలకు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, జిల్లాలో నిషేధించబడిన మత్తు పదార్థాల రవాణా, విక్రయాలపై గట్టి నిఘా ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని, జిల్లాలో గంజాయి సాగు జరుగకుండా వ్యవసాయ, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాల సాగుపై మాదక ద్రవ్యాల చట్టం-1985 ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మత్తు పదార్థాలు అక్రమ రవాణా చేసే వారికి 20 సం?ల జైలు శిక్షణ, 2 లక్షల రూపాయల జరిమానా, అవసరం అయితే మరణ శిక్ష కూడా విధించడం జరుగుతుందని తెలిపారు. మత్తు పదార్థాల వినియోగం వలన కలిగే నష్టాలపై పాఠశాలలు, కళాశాలలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లాలో మత్తు పదార్థాల వినియోగం, విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎక్కడైనా మత్తు పదార్థాల నిల్వ ఉన్నట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించి తగ్గుముఖం పట్టేలా సమన్వయంతో పని చేయాలని, పట్టణ ప్రాంతాలు, కాలనీలు, పాఠశాలలు, హొటళ్ళు, విక్రయ ప్రాంతాలపై నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి కల్పన, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చక్రపాణి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి
## కార్యక్రమాలను ప్రతి గ్రామంలో
### వందశాతం అమలుచేయాలి
### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 29 సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో వందశాతం అమలుచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం భైంసా ఎం.పి.డి.ఓ కార్యాలయ సమావేశ మందిరంలో డివిజన్ పరిధిలోని మండలాలకు సంబంధించి, వివిధ శాఖల అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాలలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. తరువాయి...5లో



## 30 పోలీస్ యాక్ట్

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా, ప్రశాంతత ను పెంపొందించేందుకు 01 మార్చ్ 2024 నుండి 31 మార్చ్ 2024 వరకు, జిల్లా అంతటా లి30 పోలీస్ ఆక్ట్ 1861లి అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ కే. సురేష్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ 30 పోలీస్ఆక్ట్ 1861 అమలులో ఉన్నందున జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అధికారి లేదా పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదు. నిషేదిత ఆయుధములు అయిన కత్తులు, చాకులు, కర్రలు, జెండా కర్రలు, దుడ్డుకర్రలు, తుపాకులు ప్రేలుడు పదార్ధములు, నేరమునకు పురిగొల్పే ఎటువంటి ఆయుధములను వాడరాదు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను జనసమూహం ప్రోగు అవుట వంటివి నిషేధం. రాళ్ళను జమ చేయుట, ధరించి సంచరించుట వంటివి నిషేధం. లౌడ్ స్పీకర్ లు, డీజే లు వంటివి కూడా ఈ సమయంలో నిషేధము. నియమాలు ఎవరైనా ఉల్లంఘించిన 30 పోలీస్ ఆక్ట్ 1861 కింద శిక్షార్హులు అగుదురని ఎస్పి పేర్కొన్నారు.



## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాన్ని
## తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**భైంసా,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్**
బైంసా పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని నిర్మల్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు.పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలు,వసతులు,పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు.ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా 6506 మంది విద్యార్థులకు గాను 6227 మంది హాజరయ్యారని,279 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు.అనంతరం బైంసా ప్రాంతీయ ఆసుపత్రిని సందర్శించి అందిస్తున్న వైద్య చికిత్సలను రోగులను అడిగి తెలుసుకొని,రికార్డులను పరిశీలించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని కలెక్టర్ వైద్యాధికారులను ఆదేశించారు. వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని,విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఆసుపత్రి పర్యవేక్షకులు దేవేందర్ రెడ్డి,తహసీల్దార్ ప్రవీణ్,అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# తరగతి గది నుండే శాస్త్రీయ ఆలోచనలు మొలవాలి

## - సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:** ప్రతి తరగతి గది శాస్త్రీయ ఆలోచనలు ప్రేరేపించగలిగేలా ఉపాధ్యాయులు చక్కటి ప్రణాళికతో పనిచేస్తే తరగతి గది నుండి శాస్త్రీయ ఆలోచనలు మొలుస్తాయని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సీ బెల్లంపల్లి ప్రిన్సిపల్ ఐనాల సైదులు అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ డిపార్ట్మెంట్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సమాజాన్ని ఉత్తమమైన, ఉన్నతమైన స్థానంలోకి తీసుకుపోగల అవకాశం సైన్సు ఉపాధ్యాయులకు ఎక్కువగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను కొత్త ఆలోచనలు ఆవిష్కరణలు చేసేలా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో ముందుగా సర్ చంద్రశేఖర్ వెంకట్రామన్ (సివిరామన్) చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. భారతదేశానికి ఇప్పటివరకు భౌతిక శాస్త్రంలో నోబెల్ బహుమతి పొందిన ఏకైక శాస్త్రవేత్త సి.వి రామన్ సైన్స్ లో చేసిన ప్రయోగాలు చిరస్మరణీయం అన్నారు. బయాలజీ, భౌతిక శాస్త్రం, రసాయన శాస్త్ర విభాగాల్లో ఉత్తమ సైన్స్ ప్రదర్శనలు ఏర్పాటు చేసిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అదే విధంగా సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన వక్తృత్వ ,క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ కోట రాజ్ కుమార్, జెవిపి పొన్నం శ్రీనివాస్, సైన్స్ డిపార్ట్మెంట్ అధ్యక్షులు పొన్నాల రాజ్ కుమార్, కాసర్ల రాజేందర్, యండి.కౌసర్, శ్యామల, యాసాని హారిక,సింగారపు స్రవంతి, అధ్యాపకులు పిన్నింటి కిరణ్, చందా లక్ష్మీనారాయణ, ఆకినేపల్లి రాజేష్, కట్ల రవీందర్, ముద్దసాని శోభ, యండి. రఫీ, అనుముల అనిరుడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి ఆత్మహత్యకు ప్రభుత్వందే బాధ్యత



**బోథ్ టౌన్,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్** ఇంటర్మీడియట్ పరీక్షల నేపథ్యంలో ప్రభుత్వ నిబంధనల పేరుతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ ఉందని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు,రాష్ట్ర ఆర్గనైజ్ సెక్రెటరీ కొట్టురి ప్రవీణ్ కుమార్ బోథ్ మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన సమావేశం లో మీడియా మిత్రులతో మాట్లాడుతూ, విద్యార్థులు మనోవేదనకు గురై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు తాజాగా జైనథ్ మండలంలోని విద్యార్థి శివకుమార్ ఆత్మహత్య కాదని ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అలా చూసుకుంటే పరీక్షాలలో ఒక నిమిషం లేటుగా ప్రశ్నపత్రాలు వస్తాయి దానికి ఎవరు ఆత్మ ఆత్మహత్య చేసుకుంటారని ఆయన అన్నారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ సన్నీత్ . జస్వంత్ ఆదిత్య. గణేష్ వినిల్ కృష్ణ కార్తీక్. అశ్విత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు అవార్డులు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 29 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్** ఆశ్రమ పాఠశాలలోపదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులకు గుర్తించి, రివార్డులు, అవార్డు అందిస్తామని గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు ఆర్ రమాదేవి తెలిపారు.బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని ఆదర్శ క్రీడా పాఠశాల ఐదవ వార్షికోత్సవం,పదవ తరగతి విద్యార్థుల వీడ్కోల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ విద్యా సంవత్సరం రాష్ట్రవ్యాప్తంగా ఆశ్రమ పాఠశాలల్లో పదవ తరగతి ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులకు ,సబ్జెక్టు ఉపాధ్యాయులు వేరువేరుగా అవార్డులను అందించనున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ప్రకటించినట్లు తెలిపారు. అదే కాకుండా జిల్లాలో 10/10 జిపిఏ సాధించిన విద్యార్థులకు ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామన్నారు.ఫలితాల సాధనలో నిర్లక్ష్యం వహించిన ప్రతి ఒక్కరిపై శాఖపరమైన చర్యలు తప్పవ న్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రత్యేక ప్రణాళికతో ఉత్తమ ఫలితాలకు పదవ తరగతిలో ఉత్తమ ఫలితాల కోసం జిల్లా యంత్రాంగం ప్రత్యేకమైన సాధించిందన్నారు.క్రీడా పాఠశాలలో క్రీడలపరంగా మెరుగైన ఫలితాలు వచ్చాయన్నారు.ఈ ఏడాది వివిధ క్రీడల్లో జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి క్రీడల్లో,ఈ క్రీడా పాఠశాల నుండి 22 మంది విద్యార్థులు క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు.ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో జాతీయ అంతర్జాతీయ క్రీడల్లో పాల్గొని వన్నె తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ సమావేశంలో ఏసిఎంఓ. ఉద్ధవ్,డిఎస్ఓ. మీనా రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నైతం కృష్ణారావు,క్రీడ కోచస్ విద్యాసాగర్,అరవింద్ తిరుమల్,స్థానిక బాలుర పాఠశాల ఉపాధ్యాయులు వైరాగడ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.




# సైన్స్ ద్వారా లోకకళ్యాణం జరగాలి

**- విజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకోవాలి**

**- ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:** విద్యార్థిని విద్యార్థులు సైన్స్ విజ్ఞానాన్ని బాధ్యతాయుతంగా వినియోగించుకుని లోక కళ్యాణం కోసం పాటుపడాలని బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సైన్స్ సంబంధిత విద్యా కార్యక్రమాలను చేపట్టారు.

### సైన్స్ తో విభిన్న ఫలితాలు

సైన్స్ డే ని పురస్కరించుకొని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రత్యేక ప్రసంగం చేశారు. "సైన్స్ ఆశీర్వాదమా.. శాపమా.." అనే అంశంపై విద్యార్థులకు విభిన్న రీతిలో వివరించారు. సైన్స్ ద్వారా కలిగే లాభనష్టాలను చెప్పారు. సైన్స్ యొక్క విశిష్టతను తెలియజేస్తూనే దాని దుర్వినియోగం వలన కలిగే విపత్తులను కూలంకషంగా వివరించారు. విజ్ఞాన రంగాన్ని సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా రాబోవు తరాలకు ఒక నాణ్యమైన జీవితాన్ని అందించేలా అందరం కలిసికట్టుగా కృషి చేయాలని ఆకాంక్షించారు. అతి త్వరలో సైన్స్ డే ని ఒక విద్యా కార్యక్రమంగా అటు అధ్యాపకులకు ఇటు విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండేలా చేపట్టబోతున్నామని ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా వెల్లడించారు.

### విపత్కర పరిస్థితుల్లో మేలు

బోధన సిబ్బంది తరపున కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జంతుశాస్త్ర విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీమతి పి శ్రీలత మాట్లాడుతూ, సైన్స్ యొక్క ఉన్నతిని వివరించారు. దేశం సాధించిన వ్యాక్సినేషన్ యొక్క లాభనష్టాలను బేరీజు వేశారు. ఇదే క్రమంలో ఫిజిక్స్ అధ్యాపకులు ఎస్ శ్రీనివాస్ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియపరిచారు. సర్ సివి రామన్ గొప్పతనాన్ని ఉటంకిస్తూ... ప్రతి విద్యార్థి ఆయన అడుగుజాడల్లో నడవాలని, విశ్లేషణాత్మకంగా ముందుకు సాగాలని సూచించారు.

### విజ్ఞానాన్ని పంచుకున్న విద్యార్థులు

సైన్స్ డే ని పురస్కరించుకొని కళాశాల బీఎస్సీ బి జెడ్ సి ప్రథమ సంవత్సరం విద్యార్థినిలు కుమారి వెన్నెల, కీర్తిరాణి వారి యొక్క సైన్స్ అవగాహనను పంచుకున్నారు. నిత్య జీవితంలో సైన్స్ తమకు ఎలా ఉపయోగపడుతుందో వెలిబుచ్చారు. ఈ సందర్భంగా వారిని ప్రిన్సిపల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న

# గంజాయి పట్టివేత

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 29 మెసేజ్ సూర్య న్యూస్** అక్రమంగా తరలిస్తున్న గంజాయిని మండలంలో పట్టుకున్నట్లు ఇచ్చోడ సిఐ భీమేష్ తెలిపారు గురువారం సాయంత్రం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు మహారాష్ట్ర లోని వసీం కు చెందిన మోహిని సంతోష్ ఠాక్రే అనే మహిళ స్కూటీపై ఒరిస్సా రాష్ట్రం నుంచి మహారాష్ట్ర వసీం తరలిస్తుండగా విశ్వసనీయ సమాచారం అందగా గుడిహత్నూర్ మండలంలోని మాన్కపూర్ వద్ద గురువారం వాహనాలు తనిఖీలు చేస్తుండగా ఆమె స్కూటీని ఆపి తనిఖీ చెయగా ఆమె వద్ద28 కిలోల గంజాయి లభించిందన్నారు పట్టుబడిన గంజాయి విలువ ఏడు లక్షల వరకు ఉంటుందన్నారు గంజాయితో పాటు స్కూటీ రెండు సెల్ ఫోన్ లు స్వాధీనం చేసుకొని మహిళను అదుపులో తీసుకొని కేసు నమోదు చేశామన్నారు ఈ సమావేశంలో పోలీసు సిబ్బంది ఉన్నారు.



# రవిద్యార్థులు పరీక్షలు అంటే భయాన్ని వీడాలి

## - మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

పరీక్షలనేవి మనల్ని భయపెట్టడానికి కాదని, మన నైపుణ్యాన్ని ప్రదర్శించే వేదికలని, ఎలాంటి ఒత్తిడి, భయానికి గురికాకుండా పదవ తరగతి పరీక్షలు రాయాలని తెలిపారు. బెల్లంపల్లి లోని సింగరేణి ఫంక్షన్ హాల్లో మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించిన రానున్న పదవ తరగతి పరీక్షల పట్ల అవగాహన మరియు ప్రేరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు ప్రసంగించారు. ఇలాంటి స్ఫూర్తిదాయకమైన కార్యక్రమం ప్రతి మండలంలో నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమం సబ్జెక్ట్ ఎక్స్పర్ట్స్ తోను, మండల అభివృద్ధి అధికారి మరియు వారి సిబ్బంది, అవకాశాన్ని వినియోగించుకుని అత్యుత్తమ ఫలితాలు తీసుకురావాలని తెలియజేశారు. డి.ఎల్.పి.ఓ బిక్షపతి, సెక్టోరల్ అధికారి సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ రానున్న నెల రోజులు చాలా కీలకమని, పక్కా ప్రణాళికతో సిద్ధమైతే నూరు శాతం ఫలితాలు సాధ్యం అవ్వడమే కాక, అత్యుత్తమ జిపిఏ కూడా సాధించగలుగుతామని, విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని పోగొట్టుకుని చక్కటి ప్రణాళిక ద్వారా రానున్న పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలు తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సమన్వయకర్తలుగా శ్రీనివాస్ ఎంపీఓ, మండల పరిషత్ అధికారి మహేందర్ , విద్యాశాఖ కోఆర్డినేటర్ చౌదరీ, మండల విద్యాధికారి మహేశ్వర్ రెడ్డి, ఉన్నత పాఠశాలల ప్రానోపాధ్యాయులు వివిధ సబ్జెక్టుల విషయ నిపుణులు, సిర్పిలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది సహకారంతో సమన్వయంతో నిర్వహించడం జరిగింది. విద్యార్థులు ఈ

# నిమిషం నిబంధన తొలగించాలి

**- విద్యార్థుల జీవితాలతో చెలగాటం కుదరదు**
**- విద్యార్థి యువజన సంఘాల జేఏసీ అధ్యక్షులు మెస్రం భాస్కర్**



**ఆదిలాబాద్ ఫిబ్రవరి 29 సూర్య మేజర్ న్యూస్**

పరీక్షలకు విద్యార్థుల హాజరు కోసం నిమిషం నిబంధన వలన విద్యార్థుల చావులతో ప్రభుత్వం చెలగాటం ఆడుతున్నారని విద్యార్థి యువజన సంఘల జేఏసీ జిల్లా అధ్యక్షులు మెస్రం భాస్కర్ ఆరోపించారు. గురువారం జిల్లా కేంద్రంలో నాయకులతో కలసి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా శాఖ విధించిన హాజరు ఆలస్యం విద్యార్థులు మనోబావనకు గురై హత్మహత్యాలు చేసుకుంటున్నారని అన్నారు.జైనథ్ మండలం మగుర్ల ఆదివాసి విద్యార్థి టేకం శివకుమార్ మృతి ప్రభుత్వ హత్యగా భావిస్తున్నామని అన్నారు. విద్యార్థి కుటుంబానికి ప్రభుత్వమే బాధ్యత వహించి వారి కుటంబ నికి ప్రభుత్వ ఉద్యోగం 10 ఎకరాల భూమిని ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిదంగా నిమిషం ఆల్యంగా నిబంధన తొలగించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో విద్యార్థి యువజన సంఘల జేఏసీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు సమావేశం లో నాయకులు సురేష్, కృష్ణ, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి నూతన ఏసీపీ కి శుభాకాంక్షలు తెలియజేసిన దళితరత్న కుంభాల రాజేష్

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నూతన ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన ఏసీపీ రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి, శాలువాతో సన్మానించి,శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ మాల మహానాడు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దళితరత్న కుంభాల రాజేష్.



# గుడిహత్నూర్ ఎంపీపీగా కేంద్రే జ్ఞానోబా లక్కీడ్రా ద్వారా ఎంపిక

**గుడిహత్నూర్,ఫిబ్రవరి 29మేజర్ సూర్య న్యూస్**

గుడిహత్నూర్ ఎంపీపీగా మండలంలోని మన్నూర్ ఎంపిటిసి కేంద్రే జ్ఞానోబా లక్కీ డ్రా ద్వారా ఎంపికయ్యారు బుధవారం ఎన్నిక నిర్వహించగా సరైన మెజార్టీ రాకపోవడంతో వాయిదా పడింది గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు కాంగ్రెస్, బీఆర్ ఎస్, బీజేపీ కి చెందిన ఎంపిటిసిలు హాజరయ్యారు మన్నూర్ కు చెందిన బీఆర్ ఎస్ ఎంపీటీసీ కేంద్రే జ్ఞానోబా ఎంపిపికి పోటీలో నిలబడగా తోషం ఎంపిటిసి సాగిర్ ఖాన్ ప్రతిపాదించగా మచ్చాపూర్ ఎంపిటిసి జాదవ్ వచ్చల బలపర్చారు కాంగ్రెస్ పార్టీ నుండి గురుజ ఎంపిటిసి పెందుర్ లలిత ఎంపీపీ కి పోటీలో నిలబడగా గుడిహత్నూర్ 1ఎంపిటిసి అంకతి సవిత ప్రతిపాదించగా సీతాగొంది ఎంపిటిసి చిట్యాల కృష్ణవేణి బలపర్చారు బీజేపీకి చెందిన శాంతాపూర్ ఎంపిటిసి భారత్, గుడిహత్నూర్ 2 ఎంపిటిసి కోవ తులసి పోటీకి దూరంగా ఉండి తటస్థులుగా ఉన్నారు పోటీకి నిలబడ్డ ఇద్దరు అభ్యర్థులకు సరైన మెజార్టీ రాకపోవడంతో లక్కీ డ్రా పద్ధతి ద్వారా ఎన్నుకున్నారు ఇద్దరి పేర్లు రాసి చిట్టీలు డబ్బాలో వేశారు ప్రిసైడింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు చీటి తీయగా మన్నూర్ ఎంపీటీసీ కేంద్రే జ్ఞానోబా పేరు వచ్చింది ఎంపిపి కేంద్రే జ్ఞానోబా అని ప్రకటించి సర్టిఫికెట్ అందజేశారు అనంతరం ఎంపీపీ ఛాంబర్ లో ఎంపీపీ కేంద్రే జ్ఞానోభాను శాలువతో సన్మానించి అధికారులు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మహ్మద్ అబ్దుల్ హై, జడ్పి సూపర్ డెంట్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.





# విధుల పట్ల నిబద్ధతో సేవలందించిన శాంతాబాయి ..హెచ్. డబ్ల్యూ. ఓ సుజాత

**ముధోల్ (లోకేశ్వరం)29 ఫిబ్రవరి సూర్య మేజర్ న్యూస్ :**

విధుల పట్ల నిబద్ధతో నిస్వార్థంగా జోన్దలే శాంతాబాయి సేవందించిందని హెచ్. డబ్ల్యూ. ఓ సుజాత అన్నారు. గురువారం మండలం లోని గడ్చాంద గ్రామంలో గల ఎస్సి బాలికల సంక్షేమ హాస్టల్ లో వాచ్ వుమెన్ గా విధులు నిర్వహించిన శాంతాబాయి గురువారం పదవి విరమణ పొందారు.పదవి విరమణ ను పురస్కరించుకొని ఆమెను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలుపుతూ మిఠాయిలు తినిపించారు.ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలనుద్దేశించి మాట్లాడుతూ అంకిత భావంతో ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించిందని కొనియాడారు. నేడు పదవి విరమణ పొందడం బాధే అయిన ఉద్యోగులైన ప్రతి ఒక్కరికి ఇది సహజమేనని వారి భావాన్ని వ్యక్తం చేశారు. విధుల పట్లే విరమనే అయిన తమతో ఉన్న సానిహిత్యం నిత్యం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఆమె ఇకనుండి విశ్రాంతంగా ఉంటూ నూరేళ్లు సుఖ సంతోషంగా ఉండాలని కోరారు. అదేవిధంగా పదవి విరమణ పొందిన సందర్భంగా వారి ఆత్మీయులు జ్యోతి సంజయ్, సుజాత నాగభూషణ్, విశాఖ సునిల్, సుప్రియ అనిల్, కిరణ్, విజయ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో తోటి సిబ్బంది ఉన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో "సైన్స్ క్విజ్"పోటీ నిర్వహణ

**భైంసా,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం మీర్జాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో సర్ సి.వి రామన్ జయంతి,సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని "సైన్స్ క్విజ్"పోటీలను నిర్వహించారు.అనంతరం క్విజ్ పోటీలో గెలుపొందిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉప ప్రధానోపాధ్యాయులు మల్లిఖార్జున్,సైన్స్ ఉపాధ్యాయులు సత్యనారాయణ,శ్రీనివాస్,తెలుగు పండిత్ కడారి దశరథ్,కృష్ణా రావు,హిందీ పండిత్ అరుణ,పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



# ఏరియా జనరల్ మేనేజర్‌కు జనరల్ మజ్దూర్స్ మెమోరాండం

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలో గురువారం రోజున జనరల్ మజ్దూర్ పోస్ట్, రాబోయే రోజుల్లో పాత పద్ధతి ప్రకారం అండర్ గ్రౌండ్ జనరల్ మజ్దూర్లకే కేటాయించేలా చర్యలు తీసుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మజ్దూర్స్ ఆధ్వర్యంలో మెమోరాండం ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డికి ఇవ్వడం జరిగింది.



# పాఠశాల పనివేళలో మిట్టమధ్యాహ్నం మద్యం సేవించిన ఉపాధ్యాయుడు





**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం చెర్లపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడు రాజు కాంబ్లే గురువారం మిట్టమధ్యాహ్నం విద్యార్థులముందు మద్యం సేవించిన ఘటన గ్రామంలో కల కలం రేపింది. ఉపాధ్యాయుడు పాటశాలలో మద్యం సేవిస్తుండగా గమమించిన గ్రామస్థులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడం చర్చనీయాంశంగా మారింది. విద్యాబుద్ధులు నేర్పించాల్సిన ఉపాధ్యాయుడు పాటశాలలో మరో వ్యక్తితో కలిసి విద్యార్థుల ముందే పట్టపగలు మద్యం సేవి స్తుండడం ఈ వీడియో సోషల్ మీడియాలో చెక్కర్లు కొట్టడం తీవ్ర చర్చనీయాంశాంగా మారింది. పాటశాలలో విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు వచ్చారా? లేక మద్యం సేవించేందుకు వచ్చారా ? అంటూ ఉపాధ్యాయున్ని గ్రామస్థులు ప్రశ్నించారు. తీరాచూస్తే ఈ ఉపాధ్యాయుడు దుగినెపల్లి పాఠశాలలో పని చేస్తుండగా ఆ పాటశాల ఇటీవల మూసివేతకు గురైంది.దీంతో మండల విద్యాధికారి అక్కడినుంచి చంద్రవెల్లి ప్రాథమిక పాఠశాలకు బదిలీ చేయగా పాటశాలలో రాజు కాంబ్లేను చర్లపల్లి పాటశాల ఉపాధ్యాయురాలు సునంద లీవులో ఉండటంతో గురువారం చర్లపల్లి పాఠశాలకు వచ్చాడు. వచ్చీరాగానే సదరు ఉపాధ్యాయుడు మద్యం సేవించి గ్రామస్తులకు పట్టు పడడం గమనార్హం.

### మద్యం సేవించినట్టు ఫిర్యాదులు అందాయి

ఉపాధ్యాయుని జిల్లా విద్యాధికారికి సరెండర్ చేస్తాం చర్లపల్లిలో విధులు నిర్వహిస్తూ విద్యార్థుల ముందే మద్యం సేవించిన ఉపాధ్యాయుడు రాజు కాంబ్లేపై పిర్యాదులు అందాయి. ఉపాధ్యాయుని జిల్లా విద్యాధికారికి సరెండర్ చేస్తున్నట్లు మండల విద్యాధికారి పి మహేశ్వర్ రెడ్డి తెలిపారు.

# మోదీ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలి

**ముధోల్,29ఫిబ్రవరి,సూర్య,మేజర్ న్యూస్**

మార్చ్ 4వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగబోయే సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవం తం చేయాలని జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు ముత్యం రెడ్డి అన్నారు. గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించే పార్లమెంట్ బహిరంగ సభకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ సభకు ముఖ్యఅతిథిగా హాజరతారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్,నిర్మల్ జిల్లా కేంద్రాల నుండి కాకుండా నియోజకవర్గాల నుండి బీజేపీ పార్టీ పదాధికారులు, కార్యకర్తలు, నాయ కులు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముధోల్, తానుర్ మండలాల బీజేపీ అధ్యక్షులు కోరి పోతన్న,చిన్నా రెడ్డి, నాయకులు తాటివార్ రమేష్, సపటోళ్ల పోతన్న తదితరులున్నారు.



# శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్టాపన



**నేరడీగొండ ,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్**

నేరడిగొండ మండలకేంద్రంలో నూతనంగా ఏలేటి సుధాకర్ రెడ్డి దంపతుల చేతులమీదుగా నిర్మించిన శ్రీ రాజరాజేశ్వర స్వామి,నవగ్రహ, ద్వజా,శిఖర,మందిర ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ప్రత్యేక పూజలు చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ , మాట్లాడుతూ గుడిని నిర్మించడం ఒక గొప్పకార్యం ఇంతటి గుడిని నిర్మించి వేదా మంత్రల పండితుల నడుమ శివాలయ ప్రారంభోత్సవం కన్నులపండుగా నడిపించిన నేరడిగొండ మండల ప్రజలకు మరియు ఏలేటి సుధాకర్ రెడ్డి దంపతులకు ధన్యవాదాలు తెలిపారు అదేవిధంగా భక్తులు ప్రతిఒక్కరూ తమ మదిలో ఆధ్యాత్మికను అలవర్చుకోవడం వల్ల మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అన్నారు,ఈ కార్యక్రమంలో చుట్టుపక్కల ఉన్న గ్రామల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్‌ని కలిసిన కడెం కాంగ్రెస్ నాయకులు



**కడెం,ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్ :**

నూతనంగా ఎన్నికైన ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం ని నిర్మల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొద్దుటూరి సతీష్ రెడ్డి కడెం మండల అధ్యక్షులు మల్లేష్ యాదవ్ మరియు మండల కాంగ్రెస్ నాయకులు కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు షేక్ రఫిక్ వాజిద్ ఖాన్ భూషణ్ బబ్లు రమేష్ సలీం భూమన్న తదితరులు ఉన్నారు.

### కుబీర్ మండల నూతన ఎస్సై కి ఘన సన్మానం

**కుబీర్,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల పోలీస్ స్టేషన్‌లో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన కె.సందీప్ ను సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ కుబీర్ మండల చైర్మన్ సాప పండరి,గ్రామ యువకులతో కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు స్వచంద్,సచిత్,శ్రీకర్,సూరశేఖర్ తదితరులు ఉన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గ్రామంలో వందశాతం అమలుచేయాలి

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్





(మొదటి పేజీ తరువాయి )

గ్రామీణ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. నర్సరీలు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, పారిశుధ్యం వంటి వాటి పై మండల స్థాయి అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పర్యవేక్షించాలన్నారు. గ్రామాలలో వందశాతం ఇంటిపన్ను వసూలు చేయాలనీ పంచాయతీ అధికారులకు సూచించారు. ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలని, అపరాధ రుసుము విధించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధిహామీ పనుల్లో కూలీలా సంఖ్యను పెంచాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలికి పనిదినాలు కల్పించాలని సూచించారు. ధరణి పెండింగ్ సమస్యలకు సంబంధించి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు, పంచాయితీ సెక్రటరీల సమన్వయంతో పరిష్కరించాలని తహశీల్దార్లు ను ఆదేశించారు. వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో డి.ఆర్.డి.ఓ విజయలక్ష్మి, డి.ఈ.ఓ రవీందర్ రెడ్డి, డి.పి.ఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఈ.ఈ. సందీప్, తహసీల్దార్లు, ఎం.పి.డి.ఓ లు, ఎం.పి.ఓ లు, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి శాంతిఖని గనిలో పదవీవిరమణ కార్మికులకు సన్మానం



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని శాంతిఖని గనిలో గురువారం రోజున పదవీ విరమణ పొందిన కార్మికులు శిలుముల మల్లేష్ కేబుల్ మ్యాన్, మెరుగు హనుమయ్య కేబుల్ మ్యాన్, షేక్ గోరీ బిట్ షార్ప్ నర్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ సంజయ్ కుమార్ సిన్హా, రక్షణ అధికారి పి. రాజు, పిట్ ఇంజనీర్ రాంబాబు,వెంటిలేషన్ అధికారి పూర్ణ చందర్, సంక్షేమ అధికారి సత్యనారాయణ, ఏఐటీయూసి పిట్ సెక్రటరీ దాసరి తిరుపతి గౌడ్, యూనియన్ నాయకులు మరియు గని అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

# కంకర వేశారు.. రోడ్డు మరిచారు

- కంకర రోడ్డుపై ప్రయాణం సాగేదెలా ?
- అత్యవసర సమయంలో ఇబ్బంది పడుతున్న ప్రజలు

**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండలం సబ్ స్టేషన్ నుండి 10 కిలోమీటర్ల దూరంలో సాలిగం స్టేజి వరకు రోడ్డు వెడల్పులో భాగంగా గత రెండు సంవత్సరాల క్రితం ఉన్న కాస్త సింగిల్ రోడ్డు రోడ్డు తీశారు గత ప్రభుత్వంలో కన్నెపల్లి సబ్ స్టేషన్ నుండి శాలిగాం వరకు డబల్ రోడ్డు పనులు ప్రారంభించడం మొదలుపెట్టారు. ఈరోజు వరకు గత ప్రభుత్వంలో ప్రారంభించిన రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల పూర్తి కాలేక పోతుంది. నిత్యం వందల సంఖ్యలో ఆటోలు, బైకులు బెల్లంపల్లి నియోజకవర్గం బెల్లంపల్లి నుండి కొమరం భీం జిల్లా దహేగాం, పెంచికల్పేట్ మోట్లగూడెం, రాంపూర్ వరకు ఆటోలు బైకులు మరియు ఆర్టీసీ బస్సుల ద్వారా వేల సంఖ్యలో ప్రయాణం చేస్తున్నారు. రోడ్డు కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల బైకులు కంకర వేసి విడిచిపెట్టిన రోడ్డుపై వెళ్లడం వలన ద్విచక్ర వాహనాలపై నుండి కిందపడి ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆటోలలో ప్రయాణించే ప్రయాణికులు ఎమర్జెన్సీ హాస్పటల్ మరియు గర్భిణీ స్త్రీలను దహేగాం మండలం నుండి బెల్లంపల్లి కి వచ్చుటకు ఖాళీగా ఉంది కన్నెపల్లి సబ్స్టేషన్ వరకు వచ్చుటకు 45 నిమిషాల సమయం పడుతుంది. అదే సమయంలో ఎమర్జెన్సీ కేసులు ఆటోలలో తీసుకొని వస్తుండగా మార్గం మధ్యలో కంకర వేసిన రోడ్డుపై ఆటోలు వెళ్లడం వలన ఆటో టైర్లు పగిలిపోయి ఆగిపోతున్నాయి. అట్ల కాస్త సమయం పడుతుంది ఇప్పటికైనా ఇప్పుడున్న ప్రభుత్వం కన్నెపల్లి సబ్స్టేషన్ నుండి సాలింగం వరకు కంకర వేసి విడిచిపెట్టిన రోడ్డును బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ చొరవ తీర్చుకొని వీలైనంత తొందరలో రోడ్డు పనులు ప్రారంభించాలని చెప్పి వారికి తెలియజేస్తున్నాం. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణం అందించిన విషయం తెలిసిందే తద్వారా ఆటో డ్రైవర్ల ఉపాధిని కోల్పోయిన విషయం అందరికీ తెలిసిందే కన్నపల్లి సబ్స్టేషన్ నుండి సాలిగం స్టేజ్ వరకు పది కిలోమీటర్ల మేరకు 15 నెలలుగా కంకర్ వేసి విడిచిపెట్టిన రోడ్డుపై కంకర తేలిన రోడ్డు పైన ఆటోలు నడవడం వలన ఆటో టైర్లు 15 రోజులకు ఒకసారి ఆటో లు మరియు బైక్ టైర్లు పగిలిపోతున్నాయి. దుమ్ముతో రోడ్డు కనబడకుండా మరియు ఆపుకొని వెళ్లాల్సి వస్తుంది కనీసం రోడ్డు కాంట్రాక్ట్ ఆ రోడ్డుకు నీళు కూడా పట్టించడం లేదు కన్నెపెల్లి సబ్ స్టేషన్ నుండి శాలిగా స్టేజి వరకు రోడ్డు నిర్మించుటకు కాంట్రాక్ట్ తీసుకున్న రోడ్డు కాంట్రాక్టర్ పైన బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ చర్యలు తీసుకొని వీలైనంత తొందరలో రోడ్డు పనులను పరిశీలించి రోడ్డు పూర్తి చేయించాలని నిత్యం ప్రయాణించే ప్రయాణికులు మరియు ఆటో డ్రైవర్లు బెల్లంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కోరుతున్నాం అని బెల్లంపల్లి నియోజకవర్గం లోని బెల్లంపల్లి కన్నెపల్లి భీమిని దహేగాం మండల్ కొంచెం వెళ్లి ఆటో యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ ఓ ప్రకటనలో తెలియజేశారు.





# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

## - వడగావ్ మాజీ సర్పంచ్ కనక తులసిరాం



**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని వడగావ్ మాజీ సర్పంచ్ తులసిరాం అన్నారు. గురువారం ఇంద్రవెల్లి మండలంలోని వడగావ్ గ్రామంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో 20 లక్షల ఉపాధి హామీ నిధులతో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులతో కలసి సిసి రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పేదల సంక్షేమానికి కృషి చేసే ఏకైక ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. గ్రామాలలో అన్ని విధాలుగా అభివృద్ధి పరచడమే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముఖాడే ఉత్తం, పట్టణ అధ్యక్షుడు ఎండి జహీర్,ఎంపీటీసీ మధుకర్, నాయకులు కొడప ఆచపత్ రావ్, పెందూర్ ఆనందరావ్, మెస్రం సీతారాం,తదితరులు పాల్గొన్నారు.


# అందుల ఆశ్రమంలో గీత సత్సంగ్

**మంచిర్యాల టౌన్,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాయి దృష్టి అందుల ఆశ్రమంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో గీతా సత్సంగ్ కార్యక్రమము నిర్వహించారు.ఆశ్రమంలో ఉన్న వయోవృద్ధులందరికీ సాయి దృష్టి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు అందజేశారు.సాయి దృష్టి అందుల ఆశ్రమ పాఠశాల,వృద్ధాశ్రమంలో నిర్మించిన నూతన వంటగదిని డాక్టర్ జి కృష్ణారెడ్డి ప్రారంభించారు.పట్టణ ప్రజలందరూ తమ కుటుంబ సభ్యుల పుట్టినరోజు,పెళ్లి రోజు వేడుకలు ఆశ్రమంలో జరుపుకునే అవకాశం ఉంది అని ట్రస్ట్ సెక్రటరీ డాక్టర్ కండే కృష్ణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్రాజ్ రవీందర్ రావు,సెక్రెటరీ డాక్టర్ కృష్ణ,ట్రెజరర్ నరేందర్, కోఆర్డినేటర్ వసుమతి, రుక్మిణి, కండే ప్రభులింగం,భగవద్గీత అధ్యయనమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ధరణి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక డ్రైవ్

## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్



**మంచిర్యాల,29 ఫిబ్రవరి, సూర్య మేజర్ న్యూస్ :**

ధరణి సమస్యల పరిష్కారంపై జిల్లాలో మార్చి 1 నుండి 9వ తేదీ వరకు రెవెన్యూ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ ఒక ప్రకటనలో తెలిపారు. ధరణి సమస్యల పరిష్కారం కొరకు సి.సి.ఎల్.ఎ., జిల్లా స్థాయి అధికారులు, రాజస్వ మండల అధికారులు, తహశిల్దార్లకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అధికారాలు బదలాయించడం జరిగిందని తెలిపారు. ధరణిలో సవరింపు కొరకు జిల్లాలో 7 వేల 200 దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని, పట్టాదారు పాసు పుస్తకాలలో వివరాల సవరణ కొరకు అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు మండల అధికారులను రెండు / మూడు టీమ్లుగా ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మార్చి 1వ తేదీన ఉదయం 9 గం.లకు రాజస్వ మండల అధికారులు, తహశీల్దార్లు, ఉప తహశిల్దార్లకు సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సమావేశం ఉంటుందని, సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరపత్రం ఆవిష్కరణ

**- కళాశాల ప్రత్యేకతలు, విశిష్టతల గురించి వివరాలతో రూపకల్పన**

**- 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్లకై ముందడుగు**



**బెల్లంపల్లి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2024-25 విద్యా అడ్మిషన్ల ప్రక్రియలో భాగంగా గురువారం కళాశాల కరపత్రం ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన 'కరపత్ర రూపకల్పన కమిటీ' ఆధ్వర్యంలో దీనిని రూపొందించారు. ఈ మేరకు గురువారం కళాశాల ప్రాంగణంలో బిఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల విద్యార్థుల సమక్షంలో బోధన, బోధనేతర సిబ్బందితో కలిసి ప్రిన్సిపాల్ డాక్టర్ టి ఎస్ ప్రవీణ్ కుమార్ రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

**కళాశాల ప్రత్యేకతలను చాటుతూ...**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల కరపత్రం ప్రత్యేకతలను చాటింది. కళాశాలకు న్యాక్ బి గ్రేడ్ గుర్తింపు రావడం, గ్రీనరీలో ఏ గ్రేడ్ రావడం, ఐఎస్ఓ సర్టిఫికేషన్ ఉండడం, జిజ్ఞాస, ఆటలు, పోటీలు వంటి వాటిలో రాష్ట్ర స్థాయి ప్రతిభ కనబరచడం, మెరుగైన అడ్మిషన్లు కలిగి ఉండడం, అర్హులైన అధ్యాపకులతో బోధించడం, 'షేర్ టు కేర్ కాన్సెప్ట్' వంటి వినూత్న కార్యక్రమాలు మరియు పోటీ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధపరచడం వంటి వివరాలతో ఈ కరపత్రం రూపొందింది.

**అధ్యాపకుల క్యాంపెయినింగ్**

కరపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగిన వెనువెంటనే కళాశాల అధ్యాపకులు బృందాలుగా ఏర్పడి క్యాంపెయినింగ్ కు వెళ్లారు. ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షలు గురువారం ప్రారంభమైన నేపథ్యంలో.. ఆయా విద్యార్థులు పరీక్షలు రాసే కేంద్రాలను సందర్శించారు. కరపత్రాల ద్వారా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశిష్టతలను వివరించారు. కళాశాలలో బీఏ, బీకాం కంప్యూటర్స్, బీకాం టాక్సేషన్, బీఎస్సి ఎంపీసీ, బి జెడ్ సి కోర్సులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

**అడ్మిషన్ల కోసం సంప్రదించండి**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కోసం కళాశాలలో ఎప్పుడైనా సంప్రదించవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ సెకండియర్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు పరీక్షలు బాగా రాయాలని ఆకాంక్షించారు. ఫలితాలు రాగానే తమ కళాశాలలో అడ్మిషన్ల కొరకు దోస్తు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కరపత్రం విడుదల కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ పి. శ్రీలత, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మీ సంకల్పమే మిమ్మల్ని విజయతీరాలకు చేరుస్తుంది

**తలమడుగు,29 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**

మీ సంకల్పమే మిమ్మల్ని విజయ తీరాలకు చేరుస్తుందని కెరీర్ గార్డెన్స్, మోటివేషనల్ స్పీకర్స్ అల్లం సాయి కృష్ణ, రమణ గౌడ్లు అన్నారు. తలమడుగు మండలం ఖోడద్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గురువారం ఉదయం 11 గంటలకి వారు మార్గదర్శనం చేస్తూ విద్యార్థులు పరీక్ష భయాన్ని వీడి ఉన్న సమయాన్ని ప్రణాళిక బద్ధంగా వాడుకొని చదివితే తప్పకుండా మంచి మార్కులతో ఉత్తీర్ణులు కాగలుగుతారని, అలాగే భవిష్యత్తులో తాము ఏమి కావాలో నిర్దేశించుకుని దానికి సంబంధించిన కోర్సులను చదివితే తక్కువ సమయంలోనే తమ లక్ష్యాలను చేరుకోగలుగుతారని అన్నారు. పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులతో పాటు మిగతా విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే ప్రతి విషయాన్ని శ్రద్ధగా చదివి పరీక్షలు రాయాలని, జీవితంలో అసాధ్యమైనది ఏదీ లేదని మీరు తలుచుకుంటే దేన్నైనా సాధించుకోగలుగుతారని అనేక ఉదాహరణలతో, పిట్టకథలతో విద్యార్థులను ఆకర్షించే విధంగా వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి కృష్ణకుమారి ఉపాధ్యాయులు ఏ. లక్ష్మీ, సుకుమార్ పేట్కులే, డి. సురేఖ, ఎస్. సురేఖ, సత్యనారాయణ, వాసుదేవ్, పి ఈ టి మమత, కిరణ్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# శ్రీరామ్ సేన ఇది పేదలకు తోడుండే సేవ

**తలమడుగు,29 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్**



పేద ప్రజలకు సేవ చేయడమే కష్టంగా ఉన్న ఈ సమాజంలో సేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ ముఖ్యంగా అన్ని దానాల కంటే రక్తదానం ఎంతో గొప్పది అదే పనిగా పెట్టుకుని పేద ప్రజలకు ఎక్కడ కష్టం వస్తే అక్కడ మేమున్నామని నిలబడుతూ అనాధ వ్యక్తులకు నిరుపేద కుటుంబాల వరకు హాస్పిటల్లో రక్తం కావాలి అని విలపించిన ప్రతి సారి వెంటనే శ్రీరామ్ సేన ఆ కష్టం ముందు నిలబడి రక్తదానం చేస్తూ ఎంతోమంది అనారోగ్యంతో బాధపడుతున్న వాళ్లకు చేయూతగా ఉండి శ్రీరామ్ సేన ఉందని ధైర్యాన్ని అందిస్తోంది. ఎంతో మందిని ఆరోగ్యవంతులుగా చేసిన శ్రీరామ్ సేన ఇప్పటివరకు దాదాపుగా 10,000 పదివేల యూనిట్ల వరకు రక్తదానం చేసి జిల్లా నలుమూలల శ్రీరామ్ సేన పేరును వినిపించేలా ఆ సంఘం సభ్యులు ఎంతగానో పేద ప్రజల కోసం శ్రమిస్తూ కష్టపడతారు కష్టంలో ఉన్నప్పుడు రక్తదానమే కాదు పేదలకు అన్యాయం జరిగితే న్యాయం కోసం అక్కడ కూడా మేమున్నామని ధైర్యం ఇస్తారు. శ్రీరామ్ సేన వ్యవస్థాపకులు పెద్దివార్ శశికాంత్ ప్రతి పుట్టినరోజు సందర్భంగా రిమ్స్ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తారు. వారి కుటుంబ సభ్యుల జన్మదిన సందర్భంగా కూడా వృద్ధాశ్రమాలలో అన్నదాన కార్యక్రమాలు అనేకసార్లు రిమ్స్ లో అనారోగ్యంతో బాధపడుతున్న రోగులకు పండ్లు ఫలహారాలు పంపిణీ చేశారు. బ్లడ్ డొనేషన్ క్యాంపులు పేదవారికి సేవ చేయడం కార్యక్రమాలను నిర్వహించి మరెన్నో సంఘాలకు ఆదర్శంగా నిలుస్తుంది. అంతేకాకుండా అనాధ శవాలకి అంత్యక్రియలు చేస్తున్నారు మనుషులకే కాదు గోవులను పూజిస్తూ రోడ్డుపై మరెక్కడైనా చనిపోయి ఉన్న మూగజీవులకు సైతం అంత్యక్రియలు చేస్తారు. వీరి సేవలకు గాను అత్యధికంగా బ్లడ్ డొనేషన్ చేసినందుకు 2021 లో అప్పటి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు చేతుల మీదుగా హైదరాబాదులో శ్రీరామ్ సేన వ్యవస్థాపకులు పెద్దివార్ శశికాంత్ అవార్డును అందుకోవడం జరిగింది. %ూ%- నెగిటివ్ బ్లడ్ ఉండడమే కష్టం కానీ ఆ బ్లడ్ ని సైతం అత్యవసర సమయంలో %ూ%- నెగటివ్ బ్లడ్ రక్తదానం చేసినందుకు గాను అప్పటి అదిలాబాద్ కలెక్టర్ బుద్ధ ప్రకాష్ చేతుల మీదుగా మెమొంటోను అందుకున్నారు. శ్రీరామ్ సేన చేస్తున్న సేవా కార్యక్రమాలకు గత సంవత్సరం కూడా జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ చేతుల మీదుగా మెమొంటోను అందుకున్నారు. అదేవిధంగా వీరి సేవలకు జిల్లా ఎస్పీ ఏబీవీపీ వారు మరియు ఆయా సంఘాల వారు కూడా వీళ్ళ సేవను కొనియాడుతూ సన్మానాలు సత్కారాలు చేస్తూ శ్రీరామ్ సేన ను ప్రోత్సహిస్తున్నారు. గత పది సంవత్సరాల నుంచి ఎడతెర్పకుండా ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ కరోనా సమయంలో కూడా అనేక సేవలందించి కరోనపై గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు తోడుగా ఉన్నారు ఇలా చెప్పుకుంటూ పోతే శ్రీరామ్ సేన సంఘానికి ఎన్నో మెమొంటోల్లు మరెన్నో అవార్డులు గుర్తింపు పొందే బహుమతులను అందుకొని ఈరోజు అదిలాబాద్ జిల్లాలో శ్రీరామ్ సేన అని తెలియని వ్యక్తులే ఉండరు. శ్రీరామ్ సేన చేస్తున్న సేవలకు గాను శ్రీరామ్ సేన పేరును శ్రీరామ్ సేవ పేరుగా పిలుస్తున్నారు.

**శ్రీరామ్ సేన వ్యవస్థాపకులు పెద్దివార్ శశికాంత్...**



ఆస్పత్రులలో పేదవారికి కష్టం రావద్దనే రక్తంతో ఇబ్బంది పడద్దని ఈ సంస్థను ఏర్పాటు చేశామని ఇలా ఏర్పాటు చేసి రక్తదానమే కాకుండా అనాధ పిల్లలను అనాధాశ్రమం లో వేస్తూ వారిని విద్యార్థులుగా తీర్చిదిద్దడం వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాలు నిరుపేద ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నాము.మా సేవలను గుర్తించి ఎంతోమంది అధికారులు ప్రజా ప్రతినిధులు మమ్మల్ని ప్రోత్సహించడం చాలా సంతోషం ఇలాగే మమ్మల్ని ప్రోత్సహిస్తూ ఉండాలని ప్రజలకు మరింత సేవలందించడమే మా లక్ష్యంగా కదులుతామని శ్రీరామ్ సేవా వ్యవస్థాపకులు పెద్దివార్ శశికాంత్ అంటున్నారు.

## మావోయిస్టు ప్రభావిత ప్రాంతంలోని ఫెర్రి పాయింట్స్, పోలీస్ స్టేషన్స్ సందర్శించిన సీపీ

- ప్రాణహిత పరివాహక ప్రాంతంలో డ్రోన్ తో ప్రత్యేక నిఘా

**వేమనపల్లి,సూర్య మేజర్ న్యూస్**



రామగుండం పోలీస్ కమీషనరేట్ మంచిర్యాల జోన్ నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంచపల్లి ఫెర్రీ పాయింట్, నీల్వాయి పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాసులు , మంచిర్యాల డిసిపి సుదీర్ కేకన్ ఇతర పోలీసు అధికారులతో కలిసి గురువారం సందర్శించి, పడవలు నడిపెవారితొ, చేపలు పట్టే వారితో మాట్లాడి అక్కడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ ప్రాంతం గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నాయా, మావోయిస్టులకు సంభందించి మరియు వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. పోలీస్లు ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, యువత మంచిగా చదువుకొని ప్రభుత్వం ఉద్యోగం, ఇతర ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో ఉండాలని, సంఘవిద్రోహక శక్తులకు సహకరించవద్దని యువత తమ భవిష్యత్తు నాశనం చేసుకోవద్దన్నారు.మీ భద్రత మా బాధ్యత అని వారికీ చెప్పడం జరిగింది.అనంతరం నీల్వాయి నూతన పోలీస్ స్టేషన్ భవన నిర్మాణం పనులను పరిశీలించి, నిర్మాణం పనులు ఎప్పటికి పూర్తి కావడం జరుగుతుంది.త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని సూచించారు.నీల్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని మావోయిస్టు ప్రభావిత గ్రామాల వివరాలు, ఇక్కడి అటవీ ప్రాంతం పరిస్థితి, ప్రస్తుత పరిస్థితుల గురించి, పడవలు నడిపెవారి సమాచారం వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ ప్రాంత లోని సానుభూతి పరులు,మిలిటెంట్స్,మావోయిస్టులకు సంభందించి,వారి కదలికలు ఈ ప్రాంతంలో ఉన్నాయా అని అడగడం జరిగింది. ఎల్లపుడు అప్రమత్తంగా ఉండాలని మారుమూల ప్రాంతాల్లో సందర్శించి ప్రజల అవసరాలు, సమస్యలు తెలుసుకోవాలని చట్టపరిధిలో పరిష్కరించాలని,పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరు బాధ్యతాయుతంగా ఉంటూ తమ తమ విధులు క్రమశిక్షణతో నిర్వహించాలని తెలిపారు.యాంటీ ఎక్స్ట్రిమిస్ట్ ఆపరేషన్ లో భాగంగా తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ప్రాణహిత పరివాహక ప్రాంతంలో ప్రత్యేక నిఘా లో భాగంగా మావోయిస్టుల కదలికలు, వారు ఏదైనా సంఘటనలకు పాల్పడే సమాచారం ముందస్తుగా తెలుసుకోవడం కోసం సాంకేతిక పరిజ్ఞానంను ఉపయోగించి డ్రోన్ పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అని ఈ ప్రాంతంలో ఎలాంటి అవాంఛనియా సంఘటనలు జరగకుండా సరిహద్దు ప్రాంత ప్రజలకు ఒక సురక్షితమైన, ప్రశాంతమైన వాతావరణంలో ప్రజలు తమ అమూల్యమైన ఓటు ను స్వేచ్ఛ వాతావరణంలో వినియోగించు కోనేలా చూడవలసిన బాధ్యత పోలీస్ శాఖపై ఉందన్నారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎన్నికలు ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికలు జరిగే విధంగా పోలీస్ అధికారులు సిబ్బంది పనిచేయడం జరుగుతుంది అని తెలిపారు.అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు హెూం గార్డ్ స్థాయి అధికారి నుండి సీపీ స్థాయి అధికారుల ద్వారా జన జీవన స్రవంతిలో కలిసి కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండవచ్చు అని లొంగిపోయిన వారికి ప్రభుత్వం తరపున వచ్చే అన్ని లాభాలు అందేలాగా పోలీస్ శాఖ తరుపున అండగా ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్,చెన్నూర్ ఇన్స్పెక్టర్ రవీందర్, నీల్వాయి ఎస్ఐ సుబ్బారావు, కోటపల్లి ఎస్ఐ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ కార్మికులకు వసతులు కల్పించాలి

**నిర్మల్ ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ మండలం నీలాయి పేటలో ఉపాధి హామీ కార్మికులను భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి జిల్లా కార్యదర్శి సయ్యద్ మహమూద్ కలిశారు. పని చేసే కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత సంవత్సరం చేసిన కూలీ డబ్బులు రాలేదని రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వం వెంటనే రాని కూలీ డబ్బులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఉపాధి హామీ కార్మికులకు రోజుకు కూలి 600 అందజేయాలన్నారు. మెడికల్ కిట్టు, టెంట్ సౌకర్యం కల్పించాలన్నారు.

## ఆకస్మికముగా కే జి బి వి పాఠశాల తనిఖీ నిర్వహించి పలు సూచనలు చేసిన కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్

**నిర్మల్ ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్**

పదవతరగతి పరీక్షలలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా



కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కుభీర్ మండల కేంద్రంలోని కే.జి.బి.వి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా తరగతి గదులను పరిశీలించి విద్యార్థులను సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. కష్టపడి చదివి పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించాలని, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచిపేరు తీసుకురావాలని అన్నారు. ప్రతి సబ్జెక్ట్ లో ప్రతి విద్యార్థి సందేహాలను నివృత్తి చేసేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. వంటగది, డైనింగ్ హాల్ ను పరిశీలించి, ప్రతిరోజూ మెనూ ప్రకారం భోజనం అందించాలని, రికార్డులలో నమోదు చేయాలన్నారు.

### విద్యుత్ శాఖ కార్యాలయంలో సమావేశం

**నిర్మల్ ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్**

తెల్ల రేషన్ కార్డు ఉన్న వినియోగదారులందరికీ గృహజ్యోతి పథకంలో 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు అందజేస్తామని విద్యుత్ శాఖ డీఈ నాగరాజు అన్నారు. నిర్మల్లోని విద్యుత్ శాఖ కార్యాలయంలో స్పాట్ బిల్లింగ్ ఆపరేటర్లతో గురువారం సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న గృహ జ్యోతి పథకంలో 200 యూనిట్లు దాటితే వినియోగదారులు పూర్తి బిల్లు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

### వంద పడకల ఆసుపత్రిలో రోగుల అవస్థలు -ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్కి.బస్తీవాసుల విన్నపం

**బెల్లంపల్లి టౌన్, ఫిబ్రవరి 28 సూర్య మేజర్ న్యూస్**

13వ వార్డులోని 100 పడకల ఆసుపత్రిలో వచ్చే రోగులను సరిగ్గా చూడడం లేదని మరియు సిబ్బంది రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని రోగులను ఇబ్బంది గురి అవుతున్నారని టీపీసీసీ ఓబీసీ రాష్ట్ర వైస్ చైర్మన్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బండి ప్రభాకర్ యాదవ్ దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆసుపత్రి సూపరిడెంట్ రవికుమార్ ని మరియు సిబ్బందిని పిలిచి మాట్లాడడం జరిగింది. ఇదే సమస్యపై సూపర్డెంట్ మాట్లాడుతూ ఇకనుండి ఇలాంటి సమస్యలు రాకుండా చూసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ఆస్పత్రిలో ఉన్న సమస్యలను సూపర్డెంట్, తెలియజేయడంతో ఎమ్మెల్యేతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బస్తి ప్రజలు తదితరులు.

### అభయహస్తంలో భాగంగా మరో రెండు పథకాల అమలుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబరాలు

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దా పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు మహిళలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి పల్లె రాజు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అభయహస్తం 6 గ్యారంటీ పథకాలలో మరో రెండు పథకాలు 500/రూ గ్యాస్ సిలెండర్, 200 యూనిట్ల వరకు విద్యుత్ ఫ్రీ పథకాలను అలాగే సింగరేణి కార్మికుడు ఏదైనా ప్రమద వశాత్తూ మరణిస్తే 1 కోటీ రూపాయల ఇన్సూరెన్స్ వర్తించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినా సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది, ఈ యొక్క కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్లె రాజు , మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, వైస్ చైర్మన్ ఏర్రం విద్యాసాగర్, కౌన్సిలర్స్ పనసా రాజు, పొలం సత్యం, పుల్లూరి సుధాకర్, కొక్కుల స్రవంతి, పార్టీ అధికార ప్రతినిధి ఒడ్నాల శ్రీనివాస్, ధికొండ శ్యామ్ గౌడ్, యూత్ అధ్యక్షులు మొకనపల్లి రామకృష్ణ, మైనార్టీ అధ్యక్షులు అఫ్జల్ లాడెన్, ఐఎన్టియుసి నాయకులు తెజవత్ రాంబాబు, మెట్ట సుధాకర్, బత్తుల వేణు, బింగి శివ కిరణ్, ఎర్రబెల్లి రాజేష్, కొక్కుల సతీష్, పలిగిరి కనకరాజు, పుల్లూరి కళ్యాణ్, కనకం వెంకటేశ్వర్లు, కుర్మా సుగుణకర్, రాచర్ల సరేష్, సురేందర్, వేల్పుల సత్యం, జంగంపల్లి మల్లయ్య, శ్రీకాంత్ రెడ్డి, రాంసాయి, భుమేష్, మలేష్, సర్వర్, మహిళ నాయకురాళ్ళు పుష్ప ,సునీత, శారద, రాజేశ్వరి ,దీప ,కమల,సృజన తదితరులు పాల్గొన్నారు.

## ఉత్పత్తి ఉత్పాదకతపై సమీక్షా సమావేశం

- ఫిబ్రవరి మాసంలో 90శాతం బొగ్గు ఉత్పత్తి
- ఏరియా జిఎం మనోహర్



**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి ఏరియాలో ఫిబ్రవరి మాసంలో 90శాతం బొగ్గు ఉత్పత్తిని సాధించినట్లు మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ మనోహర్ తెలిపారు. గురువారం ఏరియా జిఎం కార్యాలయంలో ఉత్పత్తి ఉత్పాదకతపై నిర్వహించిన విలేకరుల సమావేశంలో మందమర్రి ఏరియాలో ఫిబ్రవరి మాసంలో సాధించిన బొగ్గు ఉత్పత్తి వివరాలను జీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫిబ్రవరి నెలలో భూగర్భ గనుల ద్వారా కేవలం 40శాతం బొగ్గు ఉత్పత్తి సాధించగా, ఓసిపి ల ద్వారా 107శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన తెలిపారు. ఫిబ్రవరి మాసంలో ఏరియాలోని కేకే 5 గని 104శాతం, కాసీపేట గని 33శాతం, కాసిపేట-2 గని 34శాతం, శాంతిఖని గని 20శాతం, కేకే ఓసిపి 97శాతం, ఆర్కే ఓసిపి 117శాతం ఉత్పత్తిని సాధించినట్లు ఆయన వెల్లడించారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో మందమర్రి ఏరియా ఉత్పత్తి లక్ష్యంలో ఫిబ్రవరి మాసం వరకు 90శాతం లక్ష్యాన్ని సాధించామని, గడిచిన మాసంతో పోలిస్తే ఫిబ్రవరి మాసంలో ఎక్కువ బొగ్గు ఉత్పత్తి సాధించామని వివరించారు. ఏరియాలోని ఆర్కెపి ఓసిపి, కేకే 5 గనులు ఫిబ్రవరి మాసంలో 100శాతానికి పైగా బొగ్గు ఉత్పత్తి సాధించడంతో ఆయా గనుల అధికారులను, సూపర్ వైజర్లను, కార్మికులను ఆయన అభినందించారు. ఏరియాలో మిగిలిన గనులు సైతం ఉత్పత్తిలో పుంజుకొని, తమకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి, ఏరియాను ప్రగతి పథంలో నడపడానికి అందరూ కృషి చేయాలన్నారు. ఏరియాలో భూగర్భ గనులు ఉత్పత్తి లక్ష్యసాధనలో వెనుకబడి ఉన్నాయన్నాయని, ఏరియాలో ఉత్పత్తి లక్ష్యసాధన మరింత మెరుగుపరుచుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. లక్ష్యాన్ని సాధించే దిశలో ప్రతి ఒక్కరూ రక్షణ సూత్రాలు పాటిస్తూ సంస్థ ఉత్పత్తిలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఉత్పత్తి తో బాటు సంక్షేమ కార్యక్రమాలు కూడా చక్కగా నిర్వహించుకుంటున్నామని అందులో భాగంగా సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మక్క సారలమ్మ జాతర అందరి సహకారంతో నాలుగు రోజులు దిగ్విజయంగా నిర్వహించుకున్నామని, అలాగే సింగరేణి పాఠశాలలో 49 వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించామని తెలిపారు. అలాగే ఎమ్మెల్యే వివేక్, సిఎండి బలరాం చేతుల మీదుగా ప్రారంభించిన స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో రెండు కోర్సులకు శిక్షణ ప్రారంభించామని, శిక్షణ అనంతరం వారికి సర్టిఫికెట్ కూడా అందజేస్తామని తెలిపారు. కార్మికుల ఆరోగ్య సంక్షేమం కోసం సింగరేణి వ్యాప్తంగా 5196 మెడికల్ కార్డ్ లను అందజేశామని, ఫిబ్రవరి మాసంలో మందమర్రి ఏరియాలో పదవి విరమణ పొందిన 94 మందికి మెడికల్ కార్డ్ అందజేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యామ్ సుందర్, ఎండీ అసిఫ్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### కాశాలలో ప్రవేశం కోసం పోస్టర్ల విడుదల

**నిర్మల్ ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశం కోసం కోర్స్ సమాచారంతో కూడిన గోడ ప్రతులను కళాశాల ప్రిన్సిపల్ భీమా రావ్ గురువారం కళాశాల అధ్యాపకులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ తమ కళాశాల లో ఉత్తమ అర్హతలు, అత్యుత్తమ బోధన నైపుణ్యాలు కల్గిన అధ్యాపకులు ఉన్నారని, డిజిటల్ తరగతి గదులు, ల్యాబ్స్ ఉన్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.



## రంజాన్‌కి సౌకర్యాలు కల్పించాలని కలెక్టరేట్‌లో వినతి

**నిర్మల్ ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్**



రంజాన్ మాసంలో సౌకర్యాలు కల్పించాలని కోరుతూ గురువారం నిర్మల్ కలెక్టరేట్లో కలాంగుణం సొసైటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సొసైటీ జిల్లాధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ మాట్లాడారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నిర్మల్ తో పాటు గ్రామీణ ప్రాంతాల్లో పూర్తిస్థాయి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. పారిశుధ్యం, తాగునీరు వంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు.

## వన్ టైం సెటిల్మెంట్ స్కీమ్ కింద 90శాతం వడ్డీ రాయితీ

### పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్.**



నివాస గృహాలకు సంబంధించిన బకాయిలు ఉన్నవారికి వన్ టైం సెటిల్మెంట్ స్కీమ్ కింద 90శాతం వడ్డీ రాయితీని రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని పురపాలక సంఘం కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మందమర్రి పట్టణ ప్రజలు ఇంటి పన్నులు, నీటి కొళాయి పన్నులు, ట్రేడ్ లైసెన్స్, ఎంక్రోచ్మెంట్ పన్నులు, ఇతర పన్నుల బకాయిలు సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ మార్చి 31 లోపు తమ పన్నులు చెల్లించాలని లేని పక్షంలో రాష్ట్ర మున్సిపల్ చట్ట ప్రకారం ఆస్తులను జప్తు చేయడంతో పాటు నీటి కొళాయి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని తెలిపారు.

## చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### తహశీల్దార్ చంద్రశేఖర్

**మందమర్రి, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని, భారత రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని మందమర్రి మండల తహశీల్దార్ చంద్రశేఖర్, ఎస్సై రాజశేఖర్ అన్నారు. గురువారం పౌర హక్కుల దినోత్సవం సందర్భంగా మందమర్రి మండల పరిధిలోని చిర్రకుంట గ్రామ పంచాయితీ కార్యాలయంలో స్వేచ్ఛ,సమానత్వం,సౌభ్రాతృత్వం కలిగి ఉండాలని గ్రామ ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పించిందని, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. సమాజంలో కులాల పట్ల, వ్యక్తుల పట్ల ఆర్థిక అసమానతలు తొలగించడం, సమాజంలో అంటరానితనం అనేది లేకుండా నిర్మూలించడమే పౌర హక్కుల దినోత్సవ ముఖ్య ఉద్దేశమని అన్నారు. అసమానతలు లేని సమాజం కోసం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం చేపట్టిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఎస్సై శివనీతి రాజశేఖర్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగినా చట్టపరమైన చర్యలు ఉంటాయని, ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపితే చట్టారీత్యా నేరం అవుతుందని, పౌరులు తమ హక్కులకు లోబడి బాధ్యతాయుతంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చిర్రకుంట గ్రామ సర్పంచ్ ఒడ్నాల కొమురయ్య, నాయకులు గందె రామ్ చందర్, రెవెన్యూ సిబ్బంది, పోలీసు సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## దొంగతనం కేసులో ఇరువురికి జైలు శిక్ష

**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2021 ఆగస్ట్ 1 జరిగిన ద్విచక్ర వాహనం దొంగతనం కేసుల్లో గురువారం ఇరువురు




నిందితులకు మంచిర్యాల జూనియర్ సివిల్ జడ్జి సి సంపత్ 8నెలల సాధారణ జైలు శిక్షను విధించారు. మండలంలోని అమరవాది గ్రామానికి చెందిన శనిగారపు అనిల్ కుమార్ తన హీరో హోండా మోటార్ సైకిల్ వాహనాన్ని రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియం వద్ద పార్క్ చేయగా ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేశారని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రామకృష్ణాపూర్ అప్పటి ఎస్ఐ బి సంజయ్ కేసు నమోదు చేసి విచారణ జరిపి, కోర్టు నందు చార్జ్ షీట్ దాఖలు చేశారు. కాగా ప్రస్తుత ఎస్ఐ జి రాజశేఖర్, కోర్టు డ్యూటీ అధికారి కానిస్టేబుల్ లు డి శ్రీనివాస్, కే రవి లు కోర్టులో సాక్ష్యులను ప్రవేశ పెట్టగా అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షహీన్ సుల్తానా వాదనలు వినిపించారు. వాదపవాదులు విన్న జూనియర్ సివిల్ జడ్జి సి సంపత్ నిందితులైన దండపల్లి మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన సోయం స్వామి, తిర్యాణి మండలం ఎదులపాడ్ గ్రామానికి చెందిన ఆత్రం ప్రశాంత్ కుమార్ లకు 8 నెలలు సాధారణ జైలు శిక్ష విధించారు.

## నిర్భయంగా షీ టీమ్స్ కు పిర్యాదు చేయండి

### - మహిళల భద్రతకే షీ టీమ్స్ బృందాలు

### - ఎస్ఐ ఎస్ రాజశేఖర్

**మందమర్రి టౌన్, ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్.**

ఆకతాయిలతో లైంగిక వేధింపులకు గురవుతున్న మహిళలు నిర్భయంగా షీ టీమ్స్ కు ఫిర్యాదు చేయాలని, మహిళలకు రక్షణ



కల్పిస్తూ వారి భద్రత కొరకు షీ టీంలు నిరంతరం పని చేస్తున్నాయని మందమర్రి పట్టణ ఎస్ఐ రాజనీతి రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని పోలీసుశాఖ ఆధ్వర్యంలో మహిళల భద్రత, సైబర్ క్రైం, ఆన్‌లైన్ మోసాలు తదితర అంశాలపై ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యక్షంగా కానీ, పరోక్షంగా కాని సామాజిక మాధ్యమాల్లో కానీ, బస్ స్టాపుల్లో కానీ విద్యార్థులు, మహిళలు, యువతులు లైంగిక వేధింపులకు గురైతే తక్షణమే పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 100 కు కాల్ చేయాలని, వెంటనే షీ టీమ్స్ స్పందిస్తుందని తెలిపారు. ప్రతీ మహిళా, విద్యార్థినులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో షీ టీం నిర్వహణ ఇంచార్జ్ ఎస్ఐ హేమ, హాస్టల్ ఇంచార్జ్ ఎస్ డబ్ల్యూ సంధ్యారాణి, చీఫ్ లీగల్ అడ్వైజర్ లాయర్ ఎండి సందాని, చీఫ్ లీగల్ అసిస్టెంట్ సబ్బాని సదయ్య, బ్లూ కోర్ట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

**నిర్మల్ ఫిబ్రవరి 29, సూర్య మేజర్ న్యూస్**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పట్టణ సీఐ అనిల్ అన్నారు. నిర్మల్ పట్టణ సీఐగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన్ను గురువారం ఆటో డ్రైవర్లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన్ను శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.



అనంతరం సైఆటో సేఫ్ బ్యాడ్జీలు ఆవిష్కరించారు. పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ పెరిగి పోతుందని ఆటోలను రహదారిపై నుంచి ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దని సీఐ సూచించారు.

## ఈజ్‌గాం శివమల్లన్న ఆలయ కమిటీ చైర్మన్‌గా మైలారపు మురళీ నియామకం



**కాగజ్ నగర్,29 ఫిబ్రవరి,సూర్య మేజర్ న్యూస్:**

ప్రతి సంవత్సరం ఘనంగా జరిగే కాగజ్ నగర్ మండల ఈస్ గాం శ్రీ శివ మల్లన్న స్వామి జాతర ఉత్సవ కమిటీని సిర్పూర్ నియోజకవర్గం కాంగ్రెస పార్టీ ఇంఛార్జి రావి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా మైలారపు మురళీధర్, కమిటీ సభ్యులుగా ఎమ్మాజీ శారద, శ హరి ప్రసాద్ సోని, శృంగారపు ప్రసాద్, జెరుపుల తిరుపతి, రాంటెంకి సత్తయ్యలను ఎన్నుకున్నారు. గురువారం స్థానిక శివ మల్లన్న స్వామి ఆలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రావి మురళీ తో కలిసి నూతన పదాధికారులు ప్రత్యేక పూజలు చేసి ఆలయ ఈవో ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు.

## రేషన్ ఈకేవైసీ గడువు ను వెంటనే పెంచాలి

### -నిర్మల్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకెట మహేష్ బాబు

**భైంసా,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్**



ఫిబ్రవరి 29వ తేదీతో ముగియనున్న రేషన్ ఈకేవైసీ గడువును వెంటనే పెంచాలని కోరుతూ జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు డిమాండ్ చేశారు.అంతేకాకుండా పేద,మధ్య తరగతి కుటుంబాలకు రేషన్ చాలా కీలకంగా మారిందని,నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు జత చేసిందని అన్నారు.అంతేకాకుండా కొంతమంది పిల్లలు హాస్టల్లో ఉండటం,అలాగే వృద్ధులు,చిన్నపిల్లల వేలిముద్రలు పడకపోవడంతో భవిష్యత్తులో తమ రేషన్ రద్దు అవుతుందనే ఆందోళనలో ప్రజలు ఉన్నారని అన్నారు.కాబట్టి ప్రభుత్వం వెంటనే స్పందించి ఈకేవైసీ గడువును పెంచి,ప్రతి హాస్టల్ లో క్యాంప్ నిర్వహించి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు.

## దేగాం గ్రామంలో ఘనంగా బీరప్ప కమరతి నగవెల్లి కార్యక్రమం

**భైంసా,ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్**

భైంసా మండలం దేగాం గ్రామంలోని బీరప్ప ఆలయంలో గురువారం బీరప్ప కమరతి నాగవెల్లి కార్యక్రమాన్ని కురుమ కులస్తులు ఘనంగా నిర్వహించారు.బుధవారం బీరప్ప దేవుని కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కురుమ కులస్తులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తున్న బ్యాంకు సిబ్బంది,

**వాంకిడి, ఫిబ్రవరి 29,సూర్య మేజర్ న్యూస్,**

మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో రైతులకు గురువారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు బ్యాంకు ద్వారా లబించే జీవన జ్యోతి యోజన, సురక్ష భీమ యోజన, ఆటల్ పెన్షన్ యోజన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.



పంట రుణాలు సకాలంలో చెల్లించి వడ్డీలో రాయితీని పొందాలని సూచించారు. బ్యాంకు ద్వారా లభించే రుణాలు, వివిధ పథకాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ వి.రవి, అకౌంటెంట్ అనిల్, క్యాషియర్ మనోజ్, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.